సూర్య
www.suryaa.com
02 Jul 2025 - Page 2

# గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

వరకు జీవిత బీమా సౌకర్యం ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ద్వారా లబ్ధి పొందవచ్చునని అన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కు 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు కలిగి బ్యాంకు ఖాతా కలిగిన వారందరూ ఈ పథకానికి అర్హులని, కేవలం రూ. 20 తో రూ. 2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కలదనీ అన్నారు. అటల్ పెన్షన్ యోజన ఈ పథకం 18 నుండి 40 సంవత్సరముల వయసు గలవారు అర్హులని వయసును బట్టి ప్రీమియం నిర్ధారించబడునని, 60 సంవత్సరములు పూర్తయిన తర్వాత నెలకు రూ.1000 నుండి రూ.5000 వరకు చెల్లించబడునని అన్నారు. పిఎం జెడివై రీ – కె వై సి పీఎం జేడీవై పొదుపు ఖాతాలు 10 సంవత్సరంలో పూర్తయినవి రి– కె వై సి చేయించుకోవలెను.పై తెలిపిన జన సురక్ష పథకములకు సంబంధించిన నగదు లబ్ధిదారు ల ఖాతాలో జమ అయిన తరువాత ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నందున వారి ఖాతాలకు సంబంధించిన మొబైల్ నెంబర్ కు ఎటువంటి ఓటీపీలు వచ్చిన, ఎవరు కాల్ చేసి ఓటీపీ అడిగినా లింకు పై క్లిక్ చేయమని చెప్పినా చేయవద్దని అందుకు తగిన అవగాహనను లబ్ధిదారులకు కల్పించాలని తెలిపారు. కావున భారత ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు సంబంధించిన పాంప్లెట్స్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

